# Visit of External Affairs Minister to the Russian Federation (November 7-8, 2022)

November 03, 2022

# రష్యన్ ఫెడరేషన్‌లో విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన (నవంబర్ 7-8, 2022)

నవంబర్ 03, 2022

1. విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2022 నవంబర్ 7-8 తేదీల్లో రష్యన్ ఫెడరేషన్‌లో అధికారికంగా పర్యటిస్తారు.

2. ఈ పర్యటన సందర్భంగా రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ లావ్‌రోవ్‌తో ఈఏఎం సమావేశమవుతారు. సమావేశం సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన అన్ని అంశాలను చర్చించడంతో పాటు వివిధ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలపై వారు తమ తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది.

3. వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక మరియు సాంస్కృతిక సహకారంపై భారత్-రష్యా అంతర్-ప్రభుత్వ స్థాయి కమిషన్ (ఐఆర్ఐజీసీ-టీఈసీ)లో సమస్థాయి కలిగిన, రష్యన్ ఫెడరేషన్ డిప్యూటీ ప్రధాని అలాగే వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి అయిన గౌరవనీయ శ్రీ డెనిస్ మాంటురోవ్‌తో కూడా ఈఏఎం భేటీ అవుతారు. వివిధ విభాగాల్లో ద్వైపాక్షిక ఆర్థిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చిస్తారు.

4. రెండు వర్గాల మధ్య అత్యున్నత స్థాయి సమాలోచనలకు కొనసాగింపుగా ఈ పర్యటన ఉండనుంది. 2021 జులైలో ఈఏఎం రష్యాలో పర్యటించగా, ఆ తర్వాత 2022 ఏప్రిల్‌లో రష్యా విదేశాంగ మంత్రి న్యూఢిల్లీని సందర్శించారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 3, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.